క్లుప్తంగా

పీజీ కళాశాలలో ట్రెడిషనల్ డే



బతుకమ్మ, బోనాలతో విద్యార్థినులు

గోదావరిఖనిటౌన్: స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో గురువారం ట్రెడిషనల్ డే నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ, బోనాలు, పీరీల పండుగ నిర్వహించారు. అనంతరం గారెలు, సత్తు పిండి, గుడాలు వంటి వివిధ రకాల సంప్రదాయ వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రమాకాంత్, అధ్యాపకులు సురేశ్‌కుమార్, రవిప్రసాద్, అజీజ్, సల్మా, సుల్తానా, అజయ్, యాదయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడికి స్వాగతం



స్వాగతం పలుకుతున్న ప్రతినిధులు

రామగుండం: ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మారేడు మోహన్ రామగుండం నియోజకవర్గ పర్యటనకు వచ్చారు. సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌తో కలిసి రైలులో రామగుండం చేరుకోగా.. జిల్లా అధ్యక్షుడు బుసిపాక సంతోష్‌కుమార్, గంగాప్రసాద్, ఆసంపెల్లి ఉదయ్, దబ్బెట శ్యాం, శేషు స్వాగతం పలికారు.

జీలకుంటలో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం



కార్యక్రమంలో బీజేపీ నాయకులు

ఓదెల: మండలంలోని జీలకుంట గ్రామంలో బీజేపీ నాయకులు గురువారం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యులు గొట్టిముక్కుల సురేశ్‌రెడ్డి ప్రజలతో మాట్లాడి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసున్నారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే బీజేపీ ఆధ్వర్యంలో పరిష్కరిస్తానన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రతీరోజు ఒక గ్రామంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుకొని పరిష్కరిస్తాన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చర్లపల్లి రాజుగౌడ్, వంగల రాజిరెడ్డి, వంగల బాస్కర్‌రెడ్డి, గడ్డం శ్రీకాంత్, శ్రీధర్, అగ్గి శ్రీనివాస్, మనోజ్, మాటూరి రవి, రమేశ్ పాల్గొన్నారు.

ఎలనంపుడు వేడుకలు

ధర్మారం: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో గురువారం పోచమ్మ ఎలనంపుడు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బైండ్ల పూజారులతో ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ అంజయ్య, ఎంపీటీసీ లక్ష్మి పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు మద్దతు

కాల్వశ్రీరాంపూర్: తమ డిమాండ్ల సాధన కోసం నిరసన దీక్ష చేపట్టిన పంచాయతీ కార్మికులకు గురువారం కేజీఎస్ వర్క్‌షాపు యజమాని గోరెమియా మద్దతు ప్రకటించడంతో పాటు వంటావార్పు చేపట్టి అన్నదానం చేశారు. కార్మికులు చేపట్టిన దీక్షకు మద్దతు తెలుపుతూ వారి న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఓదెల జెడ్పీటీసీ గంట రాములు యాదవ్, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి యాకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్ డిమాండ్ చేశారు.

కాలువ నిండా ముళ్లపొదలు

- శిథిలావస్థలో కల్వర్టు
- నిధులు మంజూరైనా పనులు చేపట్టని వైనం
- చివరి ఆయకట్టుకు సాగునీరు అందని పరిస్థితి



శిథిలావస్థలో కల్వర్టు



ముళ్లపొదలతో నిండిపోయిన ఆర్ఎస్‌బీ కెనాల్

కమాన్‌పూర్: కమాన్‌పూర్ మండలం గుండారం రిజర్వాయర్ నుంచి మంథని నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సాగునీరు అందించే ఆర్ఎస్‌బీ కెనాల్ పూర్తిగా ముళ్లపొదలు, పూడికతో నిండిపోయి కెనాల్ చివరి ఆయకట్టుకు సాగునీరు అందని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి ప్రాజెక్టుల నుంచి సాగునీరు విడుదల చేయడానికి సన్నాలు చేస్తున్నప్పటికీ చివరి వరకు సాగునీరు అందని పరిస్థితులు నెలకొన్నాయి.

28వేల ఎకరాలకు సాగునీరు..

గుండారం రిజర్వాయర్ నుంచి సాగునీరు అందించే ఆర్ఎస్‌బీ కెనాల్ పరిధిలోని కమాన్‌పూర్, రామగిరి, మంథని, ముత్తారం మండలాల పరిధిలో సుమారు 28వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. ప్రస్తుతం కాలువ పూడిక, ముళ్లపొదలతో నిండిపోవడంతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందని పరిస్థితులు నెలకొనడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఉపాధిహామీలో చేపట్టని పనులు..

ఆర్ఎస్‌బీ కాలువలోని పూడిక, ముళ్లపొదల తొలగింపు పనులు ఉపాధిహామీ పథకంలో చేపట్టాలని సంబంధిత అధికారుల నుంచి ఆదేశాలు ఉన్నాయి. అయినప్పటికీ ఉపాధిహామీ పథకంలో పనులు చేపట్టకపోవడంతో ఆర్ఎస్‌బీ కాలువ పూర్తిగా అడవిని తలపిస్తోంది.

శిథిలావస్థలో కల్వర్టు..

గుండారం రిజర్వాయర్ నుంచి సాగునీరు సరఫరా జరిగే ఆర్ఎస్‌బీ కెనాల్‌పై రత్నాపూర్ గ్రామం కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్లాకు వెళ్లే దారిలో కెనాల్‌పై ఉన్న కల్వర్టు పూర్తిగా శిథిలావస్థకు చేరి కూలిపోయే దశకు చేరింది. కల్వర్టు నీటి ప్రవాహానికి కూలిపోతే రైతులకు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని అంటున్నారు. కల్వర్టు మరమ్మతు చేపట్టడానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభించలేదు.

ఉపాధిహామీ పథకంలో పనులు చేపట్టాలి

గుండారం రిజర్వాయర్ నుంచి సాగునీరు సరఫరా చేసే ఆర్ఎస్‌బీ కెనాల్‌లోని పూడిక, ముళ్లపొదల తొలగింపు పనులను ఉపాధిహామీ పథకంలో చేపట్టాలి. రత్నాపూర్ గ్రామ శివారులోని కల్వర్టు పనులు చేపట్టడానికి రూ.21లక్షల నిధులు మంజూరైనా పనులు చేపట్టడం లేదు.

– రాజేందర్, ఇరిగేషన్ డీఈ

అధ్వానంగా సర్కార్ స్కూళ్లు

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్



మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో పేదలు చదువుకుంటున్నారని, వారికి కనీస సౌకర్యాలు లేక ఏ పాఠశాల భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. జిల్లాకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మండల విద్యాధికారులు లేరన్నారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. సీఎం కేసీఆర్ మనుమడు హిమాన్షుకు పాకెట్ మనీ కింద కేటీఆర్ రూ.40లక్షలు ఇచ్చారని, పేద పిల్లలకు కనీసం రూ.40 ఇచ్చే పరిస్థితి కూడా తెలంగాణలో లేదన్నారు. ముస్లిం మైనార్టీలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రుణాలను మంజూరు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారన్నారు. అసైన్డ్ భూములను పేదలకు పంచిన ప్రభుత్వమే లాక్కుంటోందని ఆరోపించారు. పెద్దపల్లిలో బస్సుడిపో ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఇప్పటికీ అమలు చేయడంలేదన్నారు. నాయకులు రియాజ్, శారద, అరుణ తదితరులున్నారు.

రోడ్డు నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ నిరసన



నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

గోదావరిఖనిటౌన్: విద్యాసంస్థలకు నిలయమైన సప్తగిరికాలనీలోని పాఠశాలలకు వెళ్లే దారి బురదమయం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పాలకవర్గం వెంటనే స్పందించి రోడ్డును నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ సప్తగిరికాలనీ నుంచి ప్రశాంత్‌నగర్ వెళ్లే దారి పూర్తిగా బురదమయమైందని నిత్యం విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలనీవాసులు నడిచివెళ్లే దారి గుంతలు పడి నీరు నిలవడంతో విద్యార్థులు, కాలనీవాసులు ప్రమాదాల బారిన పడే అవకాశముందన్నారు. అయినా పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్పొరేషన్‌కు డెవలప్‌మెంట్ కోసం రూ.కోట్ల నిధులు ఉన్నా నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. రాహుల్, డేవిడ్, మణిదీప్, అరవింద్, సుమన్, అఖిల్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను నిర్లక్ష్యం చేయడం తగదు



రామగిరి: మోకాళ్లపై నిరసన



జూలపల్లి మండలకేంద్రంలో..



ఓదెల: సంఘీభావం తెలుపుతున్న యాకయ్య

ధర్మారం: పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదని కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జెడ్పీ మాజీ చైర్మన్ లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మణ్‌కుమార్ పాల్గొని సంఘీభావం తెలిపి వారితో కలిసి భోజనం చేశారు.

15వ రోజుకు సమ్మె

జూలపల్లి: పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 15వ రోజు కొనసాగింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట వేసిన దీక్షా శిబిరంలో గ్రామాల నుంచి వచ్చిన కార్మికులు పాల్గొని నిరసన తెలిపారు. సంఘం మండల అధ్యక్షుడు వైద్య సంపత్‌కుమార్, కారోబార్ల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం, తుమ్మ మధు, గౌరవాధ్యక్షుడు బాణయ్య, నాగయ్య, లచ్చయ్య, రాంచంద్రం, శంకర్, భాస్కర్ ఉన్నారు.

ఎలిగేడు: జీపీ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల లచ్చయ్య, కార్యదర్శి ఎండీ.ఖాజా, కవ్వంపల్లి దేవయ్య, మండల అధ్యక్షుడు తీట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఆసంపల్లి చంద్రయ్య, నాయకులు కొండయ్య, మొగిలి, నర్సయ్య, సత్యనారాయణ, కోండ్ర నర్సయ్య, చిరంజీవి పాల్గొన్నారు.

కమాన్‌పూర్: పంచాయతీ కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. కన్నూరి రాంచందర్, కనుకయ్య, వెంకటేశ్, నారాయణ, శంకర్, రాజేశం, మల్లమ్మ పాల్గొన్నారు.

ఓదెల: ఓదెలలో పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి యాకయ్య గురువారం సందర్శించి సంఘీభావం తెలిపారు. పంచాయతి కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలన్నారు. వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్, కార్మికులు నాగయ్య, బ్రహ్మాచారి, రంజిత్, నరేశ్, కుమార్, రంజిత్ పాల్గొన్నారు.

ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులకు బీఎస్పీ మద్దతు



నినాదాలు చేస్తున్న బీఎస్పీ నాయకులు

జ్యోతినగర్: గత రెండు నెలలుగా సమస్యలు పరిష్కరించాలని ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతు ఇస్తున్నట్లు గురువారం బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గోలివాడ ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ పవర్ ప్లాంటులో అనేక ఏళ్లుగా కాంట్రాక్టు కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. పెరిగిన రేట్లకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెరగడంలేదని వాపోయారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులకు వైద్యం, పరిహారం విషయంలో యాజమాన్యం వివక్ష చూపుతోందని ఆరోపించారు. ఎన్టీపీసీ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. జేఏసీ నాయకులు చిలుక శంకర్, ఇజ్జగిరి భూమయ్య, లక్ష్మారెడ్డి, కంది చంద్రయ్య, సత్యం, శ్రీనివాస్, రాజమల్లయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విధానాలు నచ్చకనే పార్టీకి రాజీనామా



మాట్లాడుతున్న కుమార్

కమాన్‌పూర్: మండలంలో బీఆర్ఎస్ విధి విధానాలు నచ్చకనే పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పెయ్యల కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కార్యకర్త స్థాయి నుంచి నిరంతరం పనిచేస్తే పార్టీలో సరైన గుర్తింపు ఇవ్వకపోవడం, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పార్టీలో అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో వ్యక్తిగత కారణాలతో పార్టీకి రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు. రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షుడికి పంపుతున్నట్లు కుమార్ చెప్పారు.

కథల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీవాణి పాఠశాల విద్యార్థులు తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కథల పోటీల్లో గెలుపొందారు. ఉపాధ్యాయులు విద్యార్థులను గురువారం అభినందించారు. 20న పెద్దపల్లి జిల్లా ఐఎంఎస్ సెకండరీ స్కూల్‌లో నిర్వహించిన 'కథ చెపుతారా? ఊ కొడతాం' అనే అంశంపై పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కాలనీలోని శ్రీవాణి పాఠశాల విద్యార్థులు జూనియర్ విభాగంలో జె.అయాన్, అనుశ్రీత, ఛార్విక్, అనీష్ దైవిక్, అద్వైత, చంద్ర, సీనియర్ విభాగంలో వరాజ్, కృష్ణపటేల్, ఫరీద్, సుశ్రీత, సాకేత్ కథల పోటీల్లో పాల్గొని గెలుపొందారు. నిర్వాహకులు నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. విద్యార్థులను పాఠశాల హెచ్ఎం మానస, ఉపాధ్యాయులు అభినందించారు. ప్రోగ్రాం అసిస్టెంట్ కృష్ణమూర్తి, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ఆందోళన



ఆందోళన చేస్తున్న నాయకులు

గోదావరిఖని: బీజేపీ నాయకుల అరెస్ట్‌ను నిరసిస్తూ గురువారం స్థానిక ప్రధాన చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. బాట సింగారంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లను సందర్శించేందుకు వెళ్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రావు, బీజేపీ రాష్ట్ర నాయకులు ఈటల రాజేందర్, రఘునందన్‌రావును అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో సోమారపు లావణ్య, పి.మల్లికార్జున్, దుబాసి లలిత, కామ విజయ్, జక్కుల నరహరి, రాచకొండ కోటేశ్వర్, సాగి కిషన్ రావు, జనగామ రాజలింగం పాల్గొన్నారు.

డబుల్‌బెడ్రూం ఇళ్ల పేరుతో మోసం



మాట్లాడుతున్న శ్రీనివాస్

కమాన్‌పూర్: బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్‌బెడ్రూం పేరుతో ప్రజలను మోసం చేసిందని బీజేపీ నాయకులు ముల్మూరి శ్రీనివాస్ ఆరోపించారు. రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో డబుల్‌బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని భూమిపూజ చేసిన స్థలాన్ని ఆయన గురువారం పరిశీలించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, నాయకులు మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఊదరి కొమురయ్య, తీగల శ్రీధర్, రేణికుంట్ల విజయ్ ఉన్నారు.

'గుజ్జుల' అరెస్ట్



గుజ్జులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

పెద్దపల్లిరూరల్: హైదరాబాద్ శివారు బాటసింగారంలో డబుల్‌బెడ్రూం ఇళ్ల పరిశీలనకు వెళ్తున్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డిని ఓఆర్ఆర్ వద్ద పోలీసులు గురువారం అరెస్టు చేశారు. డబుల్‌బెడ్రూం ఇళ్ల పరిశీలనకు వెళ్లేందుకు అనుమతిలేదని గుజ్జుల కారుకు డీసీఎం వాహనం అడ్డుపెట్టి ఆపడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిశీలించేందుకు వెళ్తుండగా అరెస్టు చేయడం సరికాదన్నారు.

సంక్షిప్త వార్తలు

ప్రజలకు ఇబ్బంది రానీయొద్దు

మంథని: భారీవర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మంథని ఎమ్మెల్యే డి. శ్రీధర్‌బాబు కోరారు. గోదావరి, మానేరు నదుల్లో ప్రవాహం పెరుగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పురాతన వంతెనపై నుంచి ప్రయాణించేవారు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

సంఘం సమావేశానికి తరలిరావాలి

జూలపల్లి: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించే పద్మశాలీ సంఘం సమావేశానికి కులబాంధవులు తరలిరావాలని పద్మశాలీ యువజన సంఘం మండల అధ్యక్షుడు మేరుగు రమేశ్ కోరారు. మండల కేంద్రంతోపాటు గ్రామాల్లోని పద్మశాలీ కులస్తులు ఉదయం 11.00 గంటలకు జరిగే సమావేశానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ఆర్థికసాయం అందజేత

ఎలిగేడు: మండలంలోని రాములపల్లికి చెందిన ఆసంపల్లి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మీనర్సయ్య పంపించిన రూ.5వేల నగదును గురువారం కేసీఆర్ సేవాదళం నాయకులు అందజేశారు. మాజీ జెడ్పీటీసీ ఆసంపల్లి కమలమ్మ–అంజయ్య, కేసీఆర్ సేవాదళం జిల్లా ఉపాధ్యక్షుడు బింగి రాజు, నాయకులు బొద్దుల సాయినాథ్, తిరుపతి, నవ్య, మహేశ్, నాగేంద్ర, శంకర్, బక్కయ్య, హనుమంతు, సమ్మయ్య, సంపత్ పాల్గొన్నారు.

పార్టీని దిగజార్చేందుకే పార్టీ టికెట్ డ్రామా

గోదావరిఖని: అధికార పార్టీతో కుమ్మక్కై టీడీపీ నాయకుడు ఏడు కొండలు పార్టీని దిగజార్చేందుకు పూనుకున్నాడని పార్టీ పట్టణ అధ్యక్షుడు కోటగిరి పాపయ్య, ప్రధాన కార్యదర్శి సంగెపు రాజు విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎవరు పడితే వారు ప్రకటనలు ఇస్తే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో సీడీపీ నిధుల ద్వారా మంజూరైన రూ.10లక్షలతో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ భవనం, అలాగే ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10లక్షలతో అంతర్గత సీసీరోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమారస్వామి, ఎంపీటీసీ నిర్మల, శ్రీనివాస్, కాల్వ శంకర్, పడాల తిరుపతి, పడాల జగన్నాథం, తోడేటి తిరుపతి, ముత్యం భూమయ్య, అంజయ్య, మధురయ్య, నర్సయ్య, రాయమల్లు, పరశురాం, రాములు తదితరులు ఉన్నారు.

విమర్శలతోనే సరి.. అభివృద్ధి ఏది?



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సునీల్‌రెడ్డి

మంథని: మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఒకరినొకరు విమర్శించుకోవడం తప్ప.. అభివృద్ధిపై చిత్తశుద్ధి చూపడం లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి విమర్శించారు. ముత్తారం మండల కేంద్రంలోని వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో గురువారం సుమారు 50 మంది వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో దోపిడీ చేస్తున్నారని, ఈ ప్రాంత ప్రజల బాగోగులు చూడడం లేదని విమర్శించారు. మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, నాయకులు బిరుదు గట్టయ్య, అమ్ము శ్రీనివాస్, సిరిమల్ల తిరుమలరావు, దేవునూరి కొమురయ్య, క్రాంతి, మల్లేశ్ ఉన్నారు.

నేడు రైతన్నా మేలుకో సమావేశం

జూలపల్లి: మండలంలోని తేలుకుంట రైతువేదికలో శుక్రవారం రైతన్నా మేలుకో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి తెలిపారు. ప్రభుత్వం 24 గంటలు రైతులకు కరెంట్ సరఫరా చేసినా, కాంగ్రెస్ తప్పుడు ప్రచారంతో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నందున, అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తేలుకుంటతో పాటు చీమలపేట, నాగులపల్లె, పెద్దాపూర్ రైతులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

పేద విద్యార్థి ఉన్నత చదువుకు చేయూత



నగదు అందజేస్తున్న సంస్థ సభ్యులు

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన కీర్తి శరణ్య నీట్ ప్రవేశపరీక్షలో రాష్ట్రస్థాయిలో 979వ ర్యాంకు సాధించింది. నిరుపేద కుటుంబ కావడంతో ఉన్నత చదువుకోసం భరోసా స్వచ్ఛంద సంస్థ సభ్యుల ద్వారా జమచేసిన రూ.35వేల చెక్కును గురువారం కరీంనగర్‌లో అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు, తాటిపల్లి సతీశ్‌బాబు, లింగారావు, పాత శ్రీనివాస్ పాల్గొన్నారు.